విద్యార్థికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల పరామర్శ

జయంత్‌ను పరామర్శిస్తున్న బడుగుల లింగయ్యయాదవ్

గరిడేపల్లి, మార్చి 26 : మండలంలోని పొను గోడు గ్రామానికి చెందిన విద్యార్థి రాం జయంత్ ఇటీవల పదో తరగతి పరీక్ష రాసి ఇంటికి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గుర య్యాడు. గాయాలపాలై ఇంట్లో ఉన్న రాంజ యంత్‌ను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ మంగళవారం పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీటీసీ రాం మల్లమ్మ, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి రణపంగ సైదులు, నాయ కులు రాం సైదులు, మధు, శివ ఉన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

● పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి కుమారస్వామి

అవగాహన కల్పిస్తున్న పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి కుమారస్వామి

నాగారం, మార్చి 26 : పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేయించాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి కమార స్వామి, జిల్లా సహాయ సంచాలకులు వెంకన్న రైతులకు సూచించారు. మండలంలోని వర్ధ మానుకోట గ్రామంలో మంగళవారం 350 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి గిట్టలు ఉన్న జంతువుల్లో వస్తుందని, ఈ వ్యాధి సోకిన పశువులు మేసిన మేత, తాగు నీరు, గాలి ద్వారా ఇతర పశువులకు సంక్ర మిస్తుందని అన్నారు. ఈ వ్యాధి సోకిన పశు వుల్లో తీవ్రమైన జ్వరం, నోటిలో పుండ్లు, గిట్టల మధ్య పుండ్లు కావడం, పశువులు కుంటడం, మేత మేయకపోవడం, నోటి నుంచి చొంగ కారడం, బరువు తగ్గడం, పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గడం, పశు వులు ఎదకు రాకపోవడం, సంవత్సరం లోపు వయసు ఉన్న దూడల్లో మరణాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నా యని తెలిపారు. కార్యక్రమంలో వర్ధమాను కోట పశు వైద్య సిబ్బంది డాక్టర్ బత్తుల రవి, ఫణిగిరి ఎల్ఎస్‌టీ మురళి పాల్గొన్నారు.

చెరువుకు హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలి

తాసీల్దార్ సైదులుకు వినతి పత్రం ఇస్తున్న కల్లూరు మత్స్య సొసైటీ సభ్యులు

నేరేడుచర్ల, మార్చి 26 : మండలంలోని కల్లూరు గ్రామ శివారులో సాయి చెరువుకు హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో తాసీల్దార్ సురగి సైదు లుకు మంగళవారం వినతి పత్రం అందజే శారు. చెరువుకు శిఖం హద్దు రాళ్లు లేకపోవ డంతో పక్క రైతులు మట్టి పోసి చదును చేస్తున్నారని, మరి కొంత మంది బావులు తీసి ఆక్రమించుకుంటున్నారని వారు తెలి పారు. తక్షణమే సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని, ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మత్స్య సొసైటీ అధ్యక్షుడు రంగయ్య, కార్య దర్శి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, హుస్సేన్, లింగయ్య, రాములు, వెంక టమ్మ, పున్నయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరిలో సాంబశివుడి వర్ధంతి

సాంబశివుడి ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న అభిమాన సంఘం నాయకులు

తిరుమలగిరి, మార్చి 27 : మండల కేంద్రంలో కొనపురి సాంబశివుడు, రాము లన్న అభిమాన సంఘం రాష్ట్ర అధ్య క్షుడు నారి పరమేశ్ ఆధ్వర్యంలో మంగళ వారం సాంబశివుడి 13వ వర్ధంతిని నిర్వ హించారు. ఈ సందర్భంగా సాంబశివుడి ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పరమేశ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై సాంబశివుడి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయ కులు కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి సోమయ్య, రాంప్రభు, హనుమంతు యాదవ్, సుంకరి జనార్దన్ పాల్గొన్నారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

బెల్లం పానకాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ అధికారులు

హుజూర్‌నగర్, మార్చి 26 : ఎన్నికల కోడ్ నేపథ్యంలో నియోజ కవర్గంలోని చింతలపాలెం, మేళ్ల చెర్వు, మఠంపల్లి మండలాల్లో సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. 11లీటర్ల సారాను పట్టుకొని ఇద్దరిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ద్విచక్ర వాహనం, 200 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. 800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి నట్లు సీఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు జగన్మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, రుక్మారెడ్డి, నరేశ్, ధనుంజయ్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ సజావుగా సాగాలి

● కలెక్టర్ వెంకట్రావ్

ధాన్యం కొనుగోలుపై జిల్లా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావ్

సూర్యాపేట, మార్చి 26 : జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా అంకితభావంతో పని చేయాలని కలె క్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశిం చారు. సీఎంఆర్, ధాన్యం కొనుగోలు కేంద్రా లపై సీఎస్ శాంతికుమారి మంగళవారం నిర్వ హించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలె క్టర్.. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 1నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలన్నారు. ఏప్రిల్ 18 నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 221 కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని, వాటిలో ఐకేపీ 158, పీఏసీఎస్ కేంద్రాలు 63 ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3.55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యాన్ని చేరుకునేలా చర్యలు తీసుకోవాల న్నారు. ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరిగేలా చూడాలని, తేమ శాతం కొలిచే యంత్రాలు సరిపడా ఉంచుకోవాలని సూచిం చారు. రైతులకు నష్టం జరుగకుండా తేమ శాతం చూడాలని, తూకంలో మోసం జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తరుగు తీయకుండా జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ పూర్తయ్యే అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బం దులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఎస్ఓ మోహన్‌బాబు, జడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్‌డీఓ మధుసూదన్ రాజు, సివిల్ సప్లయ్ డీఎం రాములు, మార్కె టింగ్ అధికారి శర్మ పాల్గొన్నారు.

ఆఫీసుకు ఆలస్యంగా తాసీల్దార్

● ఆర్డీఓ ఆగ్రహం..షోకాజ్ నోటీసు జారీ

తాసీల్దార్, సిబ్బందిని విచారిస్తున్న ఆర్డీఓ వేణుమాధవరావు

ఆత్మకూర్.ఎస్, మార్చి 26 : మామూళ్ల మత్తులో రెవెన్యూ కార్యాలయం, ఇసుక అక్రమ రవాణా, సమయ పాలన పాటించని అధికారులు అంటూ మూడ్రోజులుగా పత్రి కల్లో వచ్చిన కథనాలకు కలెక్టర్ స్పందించారు. విచారణ చేపట్టాలని ఆర్డీఓ వేణుమాధవరా వును ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు విచారణ నిమిత్తం ఆర్డీఓ వేణుమాధవరావు తాసీల్దార్ కార్యాల యానికి వచ్చారు. 10:30 అయినా తాసీ ల్దార్, సర్వేయర్, సీనియర్ అసిస్టెంట్ ఆఫీ సుకు రాకపోవడంతో అటెండెన్స్ రిజిస్టర్‌లో వారికి అబ్‌సెంట్ వేశారు. తాసీల్దార్ వినోద్‌కుమార్‌కు ఫోన్ చేయగా 11:15 గంట లకు రావడంతో ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. షోకాజ్ నోటీసులు అందజేసి 24గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఆలస్యంపై కార్యాలయ సిబ్బందిని ప్రశ్నిం చారు. ఇక నుంచి 10:30 తర్వాత ఆఫీసుకు వస్తే చర్యలు ఉంటాయని సిబ్బంది నుంచి లిఖితపూర్వకంగా తీసుకున్నారు. ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేయాలని, బొప్పారం గ్రామంలో సర్వే నెంబర్ 101లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీ లించి వెంటనే నిలిపివేయాలని తాసీల్దార్‌ను ఆదేశించారు. మామూళ్లపై తాసీల్దార్ కార్యాల యంలో విచారణ చేపట్టి నివేదికను జిల్లా కలె క్టర్‌కు అందజేస్తామని ఆర్డీఓ తెలిపారు.

పాతర్లపహాడ్ సంఘబంధంలో అవినీతిపై విచారణ జరుపాలి

● కలెక్టర్‌కు సభ్యుల వినతి

ఆత్మకూర్.ఎస్, మార్చి 26 : మండలం లోని పాతర్లపహాడ్ గ్రామ సంఘబంధంలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టి దోషు లను శిక్షించాలని గ్రామ సంఘ బందం సభ్యులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌కు మంగళవారం విన తిపత్రం అందజేశారు. అనంతరం సంఘం సభ్యులు పులి వినోద, బొలక పద్మ, భీమగాని రాధమ్మ మాట్లాడుతూ పదేండ్లుగా వీబీకే లుగా పని చేస్తున్న గుంటూరు తిరుమలమ్మ, మద్దికుంట్ల రాధ, కొప్పుల మానస చదువు రాని సభ్యులతో దొంగ సంతకాలు పెట్టించు కుంటున్నారన్నారు. పర్సంటేజీ ఇవ్వకుంటే రుణాలు ఇవ్వబోమని బెదిరిస్తున్నారని ఆరో పించారు. రెండేండ్లకోసారి కొత్త బాడీని ఎన్ను కోవాలని నిబంధన ఉన్నా తుంగలో తొక్కు తున్నారని అన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్య దర్శి, కోశాధికారి, కార్యదర్శి, వీబీకేలను తొల గించి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. వీబీకే తిరుమలమ్మ బ్యాంకు వారిని మోసం చేసి సంఘబంధం నుంచి లక్ష రూపా యలు డ్రా చేసి స్వప్రయోజనాలకు వాడుకు న్నదని, ఈ విషయమై ప్రశ్నిస్తే తమను దుర్భాషలాడిందని చెప్పారు. ముగ్గురు వీబీ కేలు చేస్తున్న అవినీతిపై జిల్లా ఉన్నతాధికా రితో విచారణ జరిపించి దోషులను శిక్షించా లని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గాదగాని శోభ, పబ్బతి గంగమ్మ, యామగాని లక్ష్మి, గుంటూరు లలిత, స్వర్ణ ఉన్నారు.

ఏప్రిల్ 14 వరకు ఓటు నమోదు : తాసీల్దార్

నూతనకల్, మార్చి 26 : నూతన ఓటర్ల నమోదుకు ఏప్రిల్ 14 వరకు అవకాశం ఉన్నదని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు తెలి పారు. తాసీల్దార్ కార్యాలయంలో మంగళ వారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మే 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యత, నిజాయితీగా ఓటు వేసి పోలింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఓటరు జాబితాలో తమ పేరును చూసుకో వాలని, లేకుంటే యాప్ ద్వారా గానీ, ఫారం-6 ద్వారా గానీ నమోదు చేసుకోవా లని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసు కోనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తాసీల్దార్ శ్రీధర్ పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

మోతె, మార్చి 26 : మండలంలోని హుస్సేనాబాద్, మామిళ్లగూడెం, విభలా పురం, కరక్కాయలగూడెం, ఉర్లుగొండ గ్రామాల్లో ఎన్నికల నేపథ్యంలో సాయుధ బలగాలతో మంగళవారం కవాతు నిర్వహిం చారు. సాయుధ బలగాల ఇన్‌చార్జి సీఐడీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని ప్రజలకు సూచించారు.

క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలి

అనంతగిరి, మార్చి 26 : క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యు రాలు లక్ష్మీప్రసన్న అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని త్రిపురవరంలో మంగళ వారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలుంటే క్షయ వ్యాధి పరీక్ష చేయించుకోవాలన్నారు. దీర్ఘకాలం మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కార్య క్రమంలో పల్లె దవాఖాన వైద్యులు హరినాథ్, ప్రసన్న, శ్రావణి, వైద్య సిబ్బంది సురేందర్, కళావతి, విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అపోహాలు వీడాలి

హుజూర్‌నగర్ రూరల్ : ప్రజలు క్షయ వ్యాధి పట్ల అపోహాలు వీడాలని మండల వైద్యాధికారి పుష్పలత అన్నారు. క్షయ నిర్మూ లన దినోత్సవం సందర్భంగా మండలంలోని లింగగిరిలో మంగళవారం ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. క్షయ వ్యాధిని పూర్తిగా నివారించేందుకు ప్రభావ వంతమైన చికిత్స అందుబాటులో ఉన్నద న్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ పద్మ, హెచ్ ఈఓ ప్రభాకర్, సిబ్బంది మమత, రామకృష్ణ, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

మునగాలలో అవగాహన ర్యాలీ

మునగాల : వరల్డ్ టీబీ డే సందర్భంగా మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో క్షయ వ్యాధి అవగా హన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ ల్యాబ్ టెక్నీషియన్ కవిత క్షయ వ్యాధి లక్షణాలను ప్రజలకు వివరించారు.

మోతె : క్షయ వ్యాధి నిర్మూలనపై ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ క్షయ లక్షణాలను వివరించి, టీబీ నిర్మూల నకు కృషి చేయాలన్నారు. వైద్య సిబ్బంది కమలమ్మ, శ్రీనివాస్, వెంకన్న, నాగమణి, శ్రీదేవి, విజయశ్రీ, రాణి పాల్గొన్నారు.

అనంతగిరి : త్రిపురవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కనులపండువగా వేణుగోపాలస్వామి కల్యాణం

దివిటి ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

కోదాడ రూరల్, మార్చి 26 : మండ లంలోని తొగర్రాయి వేణుగోపాలస్వామి కల్యాణ మహో త్సవం కనులపండు గగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి దివిటీ ఉత్సవం ఎదుర్కోలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కల్యాణ మడ పంలో వేద పండితులు తిరుకల్యాణ మహో త్సవం జరిపించారు. కార్యక్రమంలో దేవా లయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటే శ్వర్‌రావు, సంధ్య, ధర్మకర్తలు శ్రీనివాస్ రావు, జ్యోతి దంపతులు, ఎంపీటీసీ గురు వమ్మ, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారా యణ, భక్తులు పాల్గొన్నారు.

ఫణిగిరి సీతారామచంద్రస్వామికి గరుడ సేవ

గరుడ సేవ నిర్వహిస్తున్న భక్తులు

నాగారం, మార్చి 26 : మండలంలోని ఫణిగిరి గ్రామంలో సీతారామచం ద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి గరుడసేవను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మికాంత్, వైస్ చైర్మన్ కల్లెట్లపల్లి సోమయ్య, యాదగిరి, భిక్షం, నాగమణి, శంకరయ్య, రవీందర్, రామ కృష్ణ, మాధవాచార్యులు, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఉర్లుగొండలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

లక్ష్మీనరసింహస్వామి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

మోతె, మార్చి 26 : మండలం లోని ఉర్లుగొండ గ్రామంలో లక్ష్మీన రసింహస్వామి కల్యాణోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణోత్సవాల్లో భాగంగా బుధ వారం గరుడ సేవ ఉర్లుగొండలో ఊరేగింపు, గురువారం హనుమం తుని సేవ సర్వారంలో ఊరేగింపు, శుక్రవారం శేషవాహన సేవ కరక్కాయలగూ డెంలో ఊరేగింపు, శనివారం గాంధొళి ఉత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి వెంకటలక్ష్మీనర్సిం హారెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ

దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న ఇండియన్ క్రిస్టి యన్ మినిస్ట్రీస్ సంస్థ నిర్వాహకులు

చిలుకూరు, మార్చి 26 : మండలంలోని సీతారాంపురం కొవ నెంట్ చర్చిలో మంగళ వారం ఇండియన్ క్రిస్టి యన్ మినిస్ట్రీస్ సహకా రంతో దివ్యాంగులకు ఉచితంగా వీల్‌చైర్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో సంస్థ అధ్యక్షుడు జెపిపాల్, రాష్ట్ర డైరెక్టర్ సాల్మన్, వీల్‌చైర్ కో ఆర్డి నేటర్ మోహన్‌కష్ణ, చర్చి ఫాదర్ అల్లూరి అబ్రహం, ముప్పరాజు గాంధీ, చందా వెంకటేశ్వర్‌రావు, రమేశ్, శ్రీనివాస్ పాల్గొ న్నారు.

28న మండల సమావేశం

గరిడేపల్లి, మార్చి 26 : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీ డీఓ కె.వనజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు హాజరు కావాలని సూచించారు.

చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు

చింతలపాలెం, మార్చి 26 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. మండలంలోని దొండపాడు వద్ద మంగళవారం పోలీసులు వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆధారాలు చూపించ కుండా తరలించే నగదు, నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తామన్నారు. రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని, వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు.

వ్యక్తి ఆత్మహత్య

కోదాడ రూరల్ : మండలంలోని నల్లబం డగూడెం గ్రామానికి చెందిన నల్లపు కిరణ్ (26) జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. మృతుడి తండ్రి భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

పిల్లలమర్రి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు సంపూర్ణం

సూర్యాపేట రూరల్, మార్చి 26 : మున్సిపా లిటీ పరిధిలోని పిల్లలమర్రి చెన్నకేశవస్వామి దేవాలయంలో ఈ నెల 20న ప్రారంభమైన అధ్యయన బ్రహ్మోత్సవాలు సోమవారం రాత్రి సంపూర్ణమయ్యాయి. చక్రతీర్థం నిర్వహించిన అనంతరం పుష్పయాగం, ద్వాదశారోధన, ధ్వజారోహణం, మూగబలి, పండిత సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గూకంటి రాజాబాబురెడ్డి ఉత్స వాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మ కర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరి ప్రసాద్‌రావు, అర్చకులు మరిగంటి వరదాచా ర్యులు, ముడుంబై రఘువరన్ ఆచార్యులు, ధరూరి రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెర్కుపల్లి క్రిష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, జానయ్య, సైదమ్మ, శంకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న తిరుపతమ్మ తిరునాళ్లు

చింతలపాలెం, మార్చి 26 : మండ లంలోని దొండపాడు గ్రామంలో తిరుప తమ్మ అమ్మవారి 21వ వార్షికోత్సవ కల్యాణ వేడుకలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా మంగళవారం అంకమ్మ అమ్మవారికి జలాభిషేకం, పూజలు నిర్వహించారు. పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తిరునాళ్ల సందర్భంగా నిర్వహిస్తున్న ఎద్దులతో బండ లాగుడు పోటీలను వీక్షించేందుకు పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మహిళలకు నిర్వహించిన కుర్చీ పోటీలు ఆకట్టుకు న్నాయి. సాయంత్రం తెలుగు నాట్య కళామండలి వారు సత్య హరిశ్చంద్ర నాటకం నిర్వహించారు.

మహిళలు ఆర్థికంగా ఎదుగాలి

● కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి

నాంపల్లి, మార్చి 26 : మహిళలు ఆర్థి కంగా ఎదుగేందుకు కృషి చేస్తానని కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి అన్నారు. మదర్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మండ లంలోని పలువురు మహిళలకు కుట్టుమిషన్ వర్క్ నేర్పించారు. శిక్షణ పూర్తి చేస్తుకున్న మహిళలకు మంగళవారం మండల కేంద్రంలో సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్ర మంలో జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మదర్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ బొజ్జ సంధ్యారెడ్డి, కత్తి రవీం దర్‌రెడ్డి, పానగంటి వెంకన్న, పూల వెంక టయ్య, యాదయ్య, దివ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోమటిరెడ్డి లక్ష్మి

ఎండిన పంటల పరిశీలన

తుంగతుర్తి, మార్చి 26 : మండలంలోని వెలుగుపల్లి గ్రామ శివారులో ఎండిన పంటలను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ మండ లాధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ నీళ్లు లేక ఎండిపోయిన వరి పొలాలకు ఎకరానికి రూ.25వేల నష్ట పరి హారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ముఖ్యమంత్రి కేసీ ఆర్ పదేండ్లుగా ఒక్క గుంట పొలం ఎండకుండా కాపాడార న్నారు. అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపిం చారు. రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి రూ.500 బోనస్ ఎప్పుడు ఇస్తారోనని ప్రశ్నించారు. పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని రమేశ్, రవికుమార్, రాములు, మల్లేశ్, వెంకన్న, రాములు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

టెట్ ఫీజు తగ్గించాలని సీఎంకు బహిరంగ లేఖ

నాగారం, మార్చి 26 : టెట్ పరీక్ష ఫీజు, డీఎస్సీ అప్లికేషన్ రుసుమును తగ్గించాలని తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ సంఘం నాయకులు తీగుళ్ల శ్రీనివాస్ మంగళవారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేనకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొని ఇప్పుడు ఫీజులు పెంచ డంతో లక్షలాది మంది నిరుద్యోగులకు భారమవుతుంద న్నారు. నిరుద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా టెట్ పరీక్ష ఫీజులు, డీఎస్సీ అప్లికేషన్ రుసుమును తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

మునుగోడు, మార్చి 26 : బైక్ అదుపు తప్పి కిందపడడంతో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం రాత్రి మండలంలోని కచాలపురం సమీపంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్గుల గూడేనికి చెందిన తీర్పారి స్వామి(22) సోమవారం రాత్రి తన బైక్‌పై మరో యువ కుడితో కలిసి ఎల్గలగూడెం నుంచి మునుగో డుకు వచ్చాడు. తిరిగి రాత్రి 8 గంటల సమ యంలో తన గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యంలో జక్కలవారిగూడెం-కచాలపురం గ్రామాల మధ్య మూలమలుపు వద్ద తన బైక్ అదుపు తప్పి పల్టీకొట్టడంతో వెనుక కూర్చున్న యువకుడు కింద పడటంతో స్వల్ప గాయాలయ్యాయి. బైక్ నడుపుతున్న స్వామి మాత్రం బైక్‌తోపాటు దాదాపు15 మీటర్ల దూరం వరకు ఈడ్చుకెల్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. 108 సాయంతో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి భిక్షం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ధర్మభిక్షం జీవితం ఆదర్శప్రాయం : సీపీఐ

బొడ్రాయిబజార్ : ధర్మభిక్షం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బొడ్రాయిబజార్, మార్చి 26 : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంక టేశ్వర్లు అన్నారు. ధర్మభిక్షం 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సూర్యాపేట పట్టణంలోని ధర్మభిక్షం భవన్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ధర్మభిక్షం పేదల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు నడిపిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆ మహనీ యుని జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చాలని కోరారు. పార్టీ నాయకులు అనంతుల మల్లీశ్వరి, వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, శంకర్, అశోక్ కుమార్, శ్రీనివాస్, రవి, శ్రీకాంత్, శ్రీనివాస్, కృష్ణ, సైదులు, సాయి బాబా, రమేశ్, సేవ్యా, సురేందర్, విజయ్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : మాజీ ఎంపీ ధర్మభిక్షం జీవితాన్ని యువత ఆద ర్శంగా తీసుకోవాలని సీపీఐ నాయ కుడు చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పిం చారు. నాయకులు రాములు, వెంక టేశ్వరు, శ్రీనివాస్, శ్రీను, సూర్యనా రాయణ, సత్యనారాయణ, రమేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని ప్రధాన కూడలి వద్ద ధర్మభిక్షం చిత్ర పటానికి సీపీఐ, సీపీఎం నాయకులు నివాళులర్పించారు. ధర్మభిక్షం గీత వృత్తిదారుల హక్కుల కోసం పార్ల మెంటులో గళమెత్తి రాజీలేని పోరాటం చేశారని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు ధనుంజయనాయుడు అన్నారు. సీపీఐ, సీపీఎం నాయకులు లింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నగేశ్, సత్యం, గోవిందు, వెంకన్న, రామ్మూర్తి, వెంకట్ పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మోతె, మార్చి 26 : పాలేరు వాగు నుంచి అనుమ తులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలి పిన వివరాల ప్రకారం.. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను నరసింహాపురం వద్ద పట్టుకొని పోలీసులు కేసు నమోదు చేశారు. రావికుంట తండాలో సారా తయారు చేసి అమ్ముతున్న అంగోతు నరే శ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో తల్లీకొడుకు మృతి

● మునగాల మండలంలో ప్రమాదం

వెంకటనర్సయ్య (ఫైల్)

రాంబాయమ్మ (ఫైల్)

మునగాల, మార్చి 26 : ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి బైక్ ఢీ కొట్టిన ప్రమాదంలో తల్లీ, కొడుకు మృతిచెందారు. ఈ సంఘ టన సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకు పాముల గ్రామ శివారులో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెర్వు మండలం కందిబండ గ్రామానికి చెందిన తమ్మా రపు వెంకటనర్సయ్య (24), తల్లి రాంబాయ మ్మ(45)తో కలిసి సూర్యాపేటలో శుభకార్యానికి బైక్‌పై వెళ్లాడు. తిరిగి వస్తుండగా మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన వెంకటనర్సయ్య, రాంబాయమ్మ అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసు కున్న సీఐ రామకృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చెరు కుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తర లించారు. కాగా, వెంకటనర్సయ్య భార్య ఏడు నెలల గర్భవతి అని తెలిసింది.